


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 8, డిసెంబర్ 2023 8 పేజీలు


# సూర్యాపేట జిల్లాకు కీలక మంత్రి పదవి

హోం శాఖ మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పార్టీ శ్రేణుల సంబరాలు

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ఊహించినట్లుగానే సూర్యాపేట జిల్లాకు కీలక మంత్రి పదవి కేటాయించారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హోం శాఖను ఇచ్చారు. దీంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మొదటి నుండి ఉత్తమ్‌కు కీలక పదవి వస్తుందని పార్టీ శ్రేణులంతా భావించారు. 1994లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. నాటి నుండి పార్టీని అంటిపెట్టుకుని ఎమ్మెల్యే, మంత్రి, టిపిసిసి అధ్యక్షుడిగా పలు పదవులను నిర్వహించి ప్రజల, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. 16 పేజీలో...

# మెరుగైన పాలన అందిస్తాం


- ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం
- పురపాలక శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారం
- నల్లగొండ జిల్లాలో అంబరానంటిన సంబరాలు
- కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం



ప్రభాతవార్త, నల్లగొండ : తెలంగాణ రాష్ట్ర మూడో ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూపుదిద్దుకుంది. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో నల్లగొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం పురపాలక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవంను చేపట్టారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో అత్యంత ప్రజాదారణ పొందిన వ్యక్తి. వివరాలు 16 పేజీలో...




# పంచాయతీ ఎన్నికల సమరానికి సన్నాహాలు




ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ సమాయాత్తం అవుతుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు సిద్ధమవుతుంది. రాష్ట్రంలో గ్రామపంచాయితీ పాలకవర్గాల పదవీ కాలం ఫిబ్రవరి 1తో ముగియనుంది. ఇప్పటి నుండి ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తేనే నిర్ణయించిన సమయానికి ఎన్నికలు నిర్వహించవచ్చనే ఆలోచనలో ఎన్నికల సంఘం ఉంది. ఈ నెల 30లోపు అధికారులను నియమించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. నూతన తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం ప్రకారం పంచాయితీరాజ్ సంస్థల టర్మ్ ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది.

వివరాలు 2లో..

# పంచాయితీ ఎన్నికల సమరానికి సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు తీసుకుంటుంది. ఆ తరువాత జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నందున ముందుగా గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సిద్దంగా ఉందా అనే విషయమై చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే. ఎన్నికల కమీషన్ మాత్రం ప్రక్రియను ప్రారంభించేందుకు నిర్ణయించింది. రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది నియామకం ఈ నెల 30లోపు పూర్తి చేసేలా కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశించడంతో కలెక్టర్లు సమాయాత్తమవుతున్నారు. ప్రతి జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎంత మంది ఓటర్లకు ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులను నియమించాలో కూడా ఎన్నికల కమీషన్ నిర్ణయించింది. దీంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. రిజర్వేషన్ వివరాలను కూడా ఇంతకు ముందే కార్యదర్శుల ద్వారా సేకరించారు. మహిళ, జనరల్, ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్ల వివరాలను సేకరించారు. అత్యవసర పరిస్థితుల్లో అదనంగా పోలింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచేలా కూడా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల సమాచారం ఇవ్వాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. దీంతో గ్రామాల్లో వివరాల సేకరణలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇక జనవరి నుండి వరుస ఎన్నికలు ఉండడంతో ఎన్నికల వేడి ఊపందుకోనుంది.

## నూతన ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



ఆలేరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్య మంత్రిగా అనుమల రేవంత్‌రెడ్డి హైదరాబాద్ ఎల్‌బి స్టేడియం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రేవంత్‌రెడ్డిని సెక్రటరియేట్‌లో కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా విరాళాల సేకరణ





## నల్లగొండలో ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా యుద్ధంలో గాయపడిన లేదా వీరమరణం పొందిన వారి సహాయర్థము ఆర్థికముగా సహాయంచేయుటకు పతాక దినోత్సవనిధికి విరాళాల సేకరణను జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ జెండా ఊపి ప్రారంభించారు.గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్‌సిసి., స్కౌట్స్,మాజీ సైనికులు,ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు ప్లాగ్ డే స్టిక్కర్ అందించి కలెక్టర్ నుండి సాయుధదళాల పతాక నిధికి విరాళం సేకరించారు.స్థానికసంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, డిఎస్‌పి మామిళ్ల శ్రీధర్‌రెడ్డి,ఇతర అధికారులకు,వాణిజ్యసంస్థల నుండి విరాళాలు సేకరించారు.ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ దేశమంతటా డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. మొదటి ప్రపంచయుద్ధము ముగిసిన నాటినుండి యుద్ధములో గాయపడిన లేదా వీరమరణం పొందిన వారి సహాయర్థము ఆర్థికముగా సహాయం చేయుటకు రాష్ట్రస్థాయిలో గౌరవ గవర్నర్ ఆధ్వర్యములో పతాక దినోత్సవ నిధిని ఏర్పాటు చేసినట్లు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యములో ఈ నిధికి సాయుధ దళాల పతాక దినోత్సవము రోజు నుండి ప్రజల వద్ద నుండి విరాళాలు సేకరించడం జరుగుతుందన్నారు.ఈనిధి ద్వారా మాజీ సైనికులకు, మాజిసైనిక వితంతువులకు వారిపైన ఆధారపడిన వారికి అనేక సంక్షేమ కార్యక్రమములకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంసిబ్బంది శివ,నర్సింహ, అంజద్, హాషిం,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండకు మూడవసారి దక్కిన హోం మంత్రిత్వ శాఖ

–నాడు టిడిపిలో రెండుసార్లు మాధవరెడ్డి

–నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉత్తం కుమార్ రెడ్డి



భువనగిరి ప్రభాతవార్త: ప్రభుత్వాలలో ముఖ్యమంత్రి తర్వాత ప్రధాన హోదా కలిగిన మంత్రి అయిన హోం మంత్రిత్వ శాఖ ముచ్చటగా మూడవసారి 24 ఏళ్ల అనంతరం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తం కుమార్ రెడ్డికి దక్కింది. గతంలో రెండు సార్లు భువనగిరి నుండి ప్రాతినిధ్యం వహించిన దివంగత నేత ఎలిమినేటి మాధవరెడ్డి టిడిపి హాయంలో ఎన్టీ రామారావు మంత్రివర్గంలో 1988లో 10 నెలల పాటు హోం శాఖను నిర్వహించారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో 1995 నుండి 99 వరకు 4 సంవత్సరాల పాటు హోం మంత్రిత్వ శాఖను నిర్వహించారు. పోలీస్ శాఖను బలోపేతం చేసి, పోలీస్ చట్టంలో మార్పులు తీసుకొచ్చి సంఘవిద్రోహక శక్తులను అణచి వేయడంలో విజయం సాధించారు. నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కాంగ్రెస్ నూతన ప్రభుత్వంలో హోం మంత్రిత్వ



శాఖ చేపట్టిన ఉత్తం కుమార్ రెడ్డికి గతంలో కిరణ్ కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన అనుభవం ఉన్న నేపథ్యంలో హోం శాఖను సమర్ధవంతంగా నిర్వహించిన అనుభవం ఉన్న నేపథ్యంలో హోం శాఖను సమర్ధవంతంగా నిర్వహించి సామాన్యులకు పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని ఉమ్మడి జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం సిఎంఆర్ డెలివరీ పూర్తిచేసి ఎఫ్‌సిఐకి వెంటనే అప్పగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ కోరారు. గురువారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో పౌరసరఫరాల అధికారులు,రైస్‌మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2022-23సీజన్లో ఇచ్చిన ధాన్యాన్ని ఇంకా కొన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ పూర్తి చేయలేదని, వారంతా వెంటనే సీఎంఆర్ పూర్తి చేయాలని తెలిపారు.వానాకాలం పూర్తి చేసిన మిల్లర్‌లు యాసంగి 2022-23 సిఎంఅర్‌డెలివరీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లను అప్రమత్తం చేస్తూ పౌరసరఫరాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రైస్ మిల్లర్ల వారిగా ఎన్ఫోర్స్మెంట్ టీం ల ద్వారా



పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరావు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు యాదగిరి, భద్రాద్రి, వెంకటేశ్వర్లు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సైబర్ సెక్యూరిటీ డీఎస్‌పీ శ్రీనివాసరావు



సూర్యాపేటక్రైం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

గురువారం జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో గల గౌతమి జూనియర్ కళాశాలలో సైబర్ మోసాలు, నేరాలపై జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్‌పీ శ్రీనివాస్‌రావు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాలకు నివారించడంలో అవగాహన కలిగి యువత, విద్యార్థులు వారి తల్లిదండ్రులను, స్నేహితులను, బంధువులను చైతన్యవంతం చేయాలని సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్‌పీ శ్రీనివాసరావు తెలిపారు. ఆన్లైన్ లావాదేవీలలోనే ఎన్నో మోసాలు జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన ప్రతి నిత్యం ఎన్నో రకాల పోన్లు, మేసేజ్‌ల రూపంలో మోసగాల్లు ప్రజలను మోసం చేస్తున్నారని అందువల్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాడెంట్ భగవాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, డైరెక్టర్ సోమిరెడ్డి, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ రవికుమార్, పోలీస్ టెక్నికల్ సిబ్బంది మహేస్, సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 7:



హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మి నర్సింహా గార్డెన్స్‌లో నిర్వహించిన రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ సోదరుడు కుమార్తె యశస్వీని, సతీష్‌కుమారల వివాహా వేడుకల్లో మాజీ మంత్రి , సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌లు గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన వధూవరులను అశీర్వ దించారు. కార్యక్రమంలో ఎంపీపీలు భగవాన్‌నాయక్, చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, కూరాకుల అంతయ్య, నడిన్డ లింగయ్య, వడ్డే సతీష్‌రెడ్డి, వజ్జ ధనుంజయ్య, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, శ్రీనివాస రెడ్డి, అవుల వెంకటయ్య, కూరాకుల రవి, కిలారి కృష్ణ, అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, బండి రమేష్, మద్దిమడుగు మార్క్, రావులపాటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జానాకు శుభాకాంక్షలు తెలిపిన అనుములమండల కాంగ్రెస్ నాయకులు


హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 7:



మాజీ సీఎల్‌పీనేత జానారెడ్డి తనయుడు కుందూరు జైవీర్‌రెడ్డి ఘన విజయం సాధించడంతో అనుముల మండల కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని జానా నివాసంలో జానారెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్‌చింతల చంద్రారెడ్డి, పిలిన్ల అంజనేయులు, అన్నెపాక శ్రీనివాస్, సోమ శేఖర్, జూపల్లి శ్రీనివాస్, జె.జె.ాసైదయ్య, వెంపటి శ్రీనివాస్, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, మజారుద్దీన్, నకిరేకంటి సైదులు, చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి, గోనే నరేందర్‌రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ అభివృద్ధికి పాటుపడాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ హయాంలో నకిరేకల్ అభివృద్ధికి పూర్తి కృషి చేయాలని , ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తాము ఆయన వెంట ఉంటామని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంతో అన్నారు.ఇటీవలి జరిగిన తెలంగాణ శాసన సభ ఎన్నికలలో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన వేముల వీరేశంను వారు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.వేముల వీరేశంను అభినందించిన వారిలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, ఐతరాజు యాదయ్య, సిలివేరు గిరి,పుల్లెంల శ్రీనివాస్, కొండల్ రెడ్డి ,శివ, తెలుసూరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ రాజీనామా

చండూరు,7డిసెంబర్,ప్రభాతవార్త:



చండూరు మండల గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ తన పదవికి గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా తను స్వయంగా గ్రంథాలయానికి చేరుకుని రాజీనామా లేఖను లైబ్రేరియన్ యుగందర్‌కు అందజేశారు. గత బై ఎలక్షన్ తరువాత బిఆర్ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఈమెకు నామినేటెడ్ పోస్టు ఇచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాజీనామా చేశారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రిపదవి ఇవ్వాలి

.... జమ్ముల వెంకటేష్ గౌడ్

మర్రిగూడ,7డిసెంబర్,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులు జమ్ముల వెంకటేష్‌గౌడ్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అత్యధిక మెజార్టీ ఇచ్చి చరిత్ర సృష్టించారని అన్నారు.నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ఆదుకునే మొదటి వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని ,అలాంటి మంచి వ్యక్తికి తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా యుద్ధం చేశారని, మునుగోడు ప్రజలు రాజగోపాల్‌రెడ్డిని గెలిపించి బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పారన్నారు. అలాంటి నాయకుడు రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని అధిష్టానాన్ని కోరారు.ఈ సమావేశంలో మాజి ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, ఏమిటి సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం

అనంతగిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తెలంగాణ శబరిమలగా విరాజిల్లుతున్న అనంతగిరి శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో అక్టోబర్ 23 నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం 46వ రోజు నిరి ఘ్నంగా కార్యక్రమం కొనసాగుతుంది. సుమారు 160 మంది అయ్యప్ప మాలధారులు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కోదాడ పట్టణానికి చెందిన యశ్వంత్ స్వామి రూ. 10,116 చెల్లించి దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, యరసాని రవి, అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్, పాలిక నరసింహరావు, అయ్యప్ప స్వామి దీక్షాదారులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి సన్నిధిన ఘనంగా కార్తీక దీపోత్సవం

మేళ్లచెరువు డిసెంబర్ 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీకదీపోత్స వములు,పంచామృత అభిషేకములు, హారతులు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దేవా లయాల్లో ఆకాశదీపోత్స వములు,దీపారాధనలు, విశేషకార్తీకదామోదర అభిషేక ములు, అర్చనలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ,సుధాకరశర్మ,సుదర్శనం ప్రసాదాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

## పదవ తరగతి నామినల్ రోల్స్ పరిశీలన

నడిగూడెం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మార్సీ భవనంలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి నామినల్ రోల్స్‌ను గురువారం పరిశీలించారు. ఈ నెల 7తో పరీక్ష ఫీజు గడువు ముగిసింది. మండలంలోని 13 పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థుల నామినల్ రోల్స్‌తో పాటు ఫీజు చలానాలు, అటెండన్స్, అడ్మిషన్ రిజిస్టర్‌లను పరిశీలించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు ఈ సందర్భంగా పలు సూచనలిచ్చారు. తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డు నెంబర్లు, విద్యార్థుల పుట్టిన తేదీ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. త్వరలో తుది విడత వెరిఫికేషన్ కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మికులకు యూనిఫామ్ పంపిణీ

నడిగూడెం, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం గ్రామంలో లేబర్ కార్డు పొందిన భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీలకు గురువారం సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి యూనిఫామ్ పంపిణీ చేశారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను పొందాలన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌లను కూడా అందజేస్తారు. భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ ఇవ్వడం పట్ల భవనాల నిర్మాణంలో పాటించాల్సిన నైపుణ్యాలను అవగతం చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మామిడి కరుణసాగర్, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరి, పత్తి పంటలు పలు చోట్ల దుబ్బతిన్నందున ప్రభుత్వం స్పందించాలన్నారు. క్షేత్రస్థాయిలో పసరిశీలన చేసి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. ముఖ్యంగా పత్తి రైతులు నష్టపోయారన్నారు. తుఫాన్ ప్రభావంతో వరి పైర్లు నేలకొరిగాయన్నారు. ధాన్యాన్ని మార్కెట్ గోడౌన్స్‌లో భద్రపరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిహారం చెల్లించకపోతే రైతులు అప్పులపాలవుతారన్నారు.

## తపాల ఉద్యోగల సమ్మెను విజయవంతం చేయాలి - కన్వీనర్ నాగరాజు

గరిడేపల్లి,డిసెంబర్ 7 ప్రభాతవార్త



ఈనెల 12 నుంచి చేపట్టే గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని ఆల్‌ఇండియా గ్రామీణ సేవక్, నేషనల్ యూనియన్ పోస్టల్ ఎంప్లాయిస్ జీడిఎస్ పిజెసిఏ సూర్యాపేట కన్వీనర్ జి.నాగరాజు కోరారు. గురువారం మండల కేంద్రంలోని గరిడేపల్లి ఉప తపాలా కార్యలయం వద్ద జరిగిన సమ్మె సన్నాహక స మావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ గ్రామీణ తపాలా ఉద్యోగులను పర్మినెంట్ చేయకుండా పనిభారాన్ని పెంచి ఇబ్బందులకు గుర్చిఏస్తుందని కమలేష్ చంద్ర కమిటీలో ఉన్న సానుకూల సిఫారసులతో పాటు 8 గంటల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెన్షన్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు అందించాలని ,సీనియర్ ఉద్యోగులకు 12,24,36 ఇంక్రిమెంట్ అందించాలని కోరారు. గ్రాడ్యూటి,గ్రూప్ ఇన్సూరె న్స్‌ను 5లక్షలకు పెంచాలని 180రోజుల సెలవుదినాలను నగదుగా మార్చుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఈసమస్యలపై చేపట్టిన నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిపిఎం,ఎబిపిఎంలు చంద్రయ్య,బలరాం,రాము, రాంబాబు, ప్రియాంక, అంజయ్య, పుల్లయ్య, బాష, శ్రీనునాయక్, వనజ, ప్రవీణ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయసిద్ధంగా ద్వార గుమ్మం ప్రతిష్ట

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో సుమారు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న శ్రీకోదండ రామాలయంలో గురువారం సాంప్రదాయసిద్ధంగా ద్వార గుమ్మ ప్రతిష్టను నిర్వహించారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో రాచకొండ రామచంద్రరావు సోదరులు, కుటుంబసభ్యులు 18గుంటల స్థలాన్ని విరాళంగా ఇవ్వగా దాతల సహకారంతో విరాళాలను సేకరించి కోదండ రామాలయ నిర్మాణాన్ని చేపట్టారు.ఆలయ నిర్మాణంలో భాగంగా నేడు వేదపండితులచే వేదమంత్రాలతో ద్వార గు మ్మ ప్రతిష్టను చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్,ఆలయ నిర్మాణ కమిటి చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి,మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు,మేనేజర్ అశోక్‌రెడ్డి,కౌన్సిలర్ తాళ్లూరి సాయి,పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పాల్వాయి రమేష్,వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్,ప్రముఖులు పులిజాల వెంకటరమణారావు,చింతకుంట్ల శ్రీను,మెట్టు వేణుగోపాల్‌రెడ్డి,కొణతం సీతారాంరెడ్డి,మాశెట్టి సైదయ్య,అమరవరపు భరత్,రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి,జెట్టి వెంకన్న,చిత్తనూరి సత్యనారాయణ,నిమ్మగడ్డ సుబ్బారావు,మహేష్,కుంకు చిన్నయ్య,యర్రంశెట్టి సత్యనారాయణ,నామ సత్యనారాయణ,గుండా సత్య నారాయణ, బట్టు మధు,కాలం సైదులు,పొనుగోటి జంగయ్య, రాంబాబు,



సైదులు, మాధవరెడ్డి, నారాయణ, గాంధీ, ప్రభాకర్‌రెడ్డి, ధనుంజయ నాయుడు, బాల వెంకటేశ్వర్లు, తాటికొండ శ్రీరాంరెడ్డి, తాటికొండ సత్య నారాయణరెడ్డి, జిన్నారెడ్డి వీరారెడ్డి, శ్రీను, గిరి చిట్యాల శ్రీను, హరి, ధనమూర్తి,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ఎక్కడ చూసిన కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

**-రేవంత్ ప్రమాణ స్వీకారానికి కదిలిన కాంగ్రెస్ దండు**

**-తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీలో చేరికలు పర్వం మొదలైంది**

*తుంగతుర్తి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం కొలువుదీరడంతో తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నుండి చేరికల పర్వం మొదలైంది. మండల పరిధిలోని బండరామారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీలకు చెందిన 50కుటుంబాలు ఎంపిటిసి మడ్డి నాగలక్ష్మికృష్ణమూర్తి, జిల్లా నాయకులు రేగటి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో నినాదాలు చేస్తూ కాంగ్రెస్ జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పులపాలు చేశారని ప్రజలందరూ ఈ నిరంకుశ బిఆర్ఎస్ పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు డిక్లరేషన్‌లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గడగడపకు తీసుకువెళ్తామన్నారు. అనంతరం హైద్రాబాద్‌లోని లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగిన



రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేరింతల కొడుతూ మహిళల కోలాటాలతో ర్యాలీగా భారీగా తరలివెళ్లారు. 15 సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల్లో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కొత్త జోష్ కనిపించింది. ఈ కార్యక్రమంలో పోడేటి యాదగిరి, ఆకారపు వెంకన్న, రమేష్, సురేందర్, రవీందర్, కిరణ్, నిమ్మల శేఖర్, నరసింహచారి, ఆకారపు మనిచెంద్, కోరుకొప్పుల నరేష్, పెండెం చంద్రశేఖర్, నాగరాజుతో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు తరలివెళ్లారు.

## ఈనెల 12 నుండి గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయండి

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త*

ఆల్ ఇండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్,నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్‌సేవక్‌ల పిలుపుమేరకు ఈనెల 12నుండి గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని గురువారం నేరేడుచర్ల పోస్టాఫీస్‌లో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామీణ తపాలా ఉద్యోగుల సూర్యాపేట డివిజన్ కన్వీనర్ జి.నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని,సీనియర్ ఉద్యోగులకు 12,24, 36సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్ మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, గ్రూప్ ఇనూ్సరెన్స్ రూ.6లక్షలకు,గ్రాట్యుటీ రూ.5 లక్షలకు పెంచాలని,కుటుంబసభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని, టార్గెట్ మేళా వేధింపులను నిలిపివేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మెను చేపట్టినట్లు తెలిపారు.ఈ సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిపిఎంలు రామ నర్సయ్య, రమేష్,జ్యోతి, చెన్నయ్య, పుల్లయ్య, నారాయణ, అశ్విని, ఉష, సునీత, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సిపిఐ అభినందనలు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని సిపిఐపార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు తెలిపారు.గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు గృహాలు లేనివారిని గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు.ఉపాధి పథకంలో కూలీలందరికీ 200రోజులు పని కల్పించి ప్రతిరోజు రూ.600లు కూలీ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. దళితుల కు దళితబంధు పథకం అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐపార్టీ పట్టణ,మండల కార్యదర్శులు యల్లబోయిన సింహాద్రి,కత్తి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,చిలకరాజు శ్రీను,లక్ష్మి,అమరారపు పున్నయ్య, ఊదర వెంకన్న,అంబటి భిక్షం,ముల్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు కృషి చేసినవారందకి ధన్యవాదాలు

**.... యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్**

*మర్రిగూడ,7డిసెంబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసి,ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించిన నాయకులు, కార్యకర్తలు,ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మర్రిగూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేత వెంకటేష్ అన్నారు.రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఎనుముల రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గంలో పదవులు పొందిన నాయకులకు వెంకటేష్ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి

*పెద్దవూర, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*



పెద్దవూర మండలం పర్వేదుల గ్రామ వాస్తవ్యులు అల్లుబెల్లి ఆదిరెడ్డిజీవన కూతురు సాయిప్రియ వివాహం హైద్రాబాద్‌లోని ఈదులకంటి రామిరెడ్డి గార్డెన్స్ నందు సాయిప్రియ నిరంజన్‌రెడ్డిల వివాహ మహోత్సవానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌కుమార్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షుడు నయీమ్‌పాష, షేక్ ముస్తాఫా, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు హద్దు చేసిన స్తంభం

*మునగాల, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

సీసీ రోడ్డు మధ్యలో హద్దుగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసిన ఘటన మండల పరిధిలోని ఇందిరానగర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామాల్లో 8-10 అడుగుల వెడల్పు సీసీ రోడ్డు వేసే క్రమంలో విద్యుత్ స్తంభాన్ని మధ్యలో ఉంచి సీసీ రోడ్డు వేయడంతో కాంట్రాక్టర్ తప్పిదమో, అధికారుల తప్పిదమో తెలియని పరిస్థితి. దీంతో పాదచారులు మినహా కార్లు, ట్రాక్టర్లు, భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. చూడటానికే రోడ్డు సెంట్రల్‌లో ఐరన్ పోల్‌తో కూడిన విద్యుత్ స్తంభం ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందోనని గ్రామస్తులు వాపోతున్నారు. పేరుకే సీసీ రోడ్డు ఉపయోగకరంగా లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సీసీ రోడ్డు ఏర్పాటులో ఎవరి తప్పిదమో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. గ్రామాల్లో అంతర్గత రహదారులు బాగుండాలని ఏర్పాటు చేసిన సీసీ రోడ్లకు స్తంభం అడ్డుగా ఉండడం పట్ల పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా గుండ్ల లాలయ్య గౌడ్ ఎన్నిక

**గుర్రంపోడ్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:**



బిసి సంక్షేమ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా గుర్రంపోడ్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన పామనగుండ్ల లాలయ్య గౌడ్ నియమిస్తూ బిసి సంక్షేమ జాతీయ అధ్యక్షులు గండి చెరువు వెంకన్న గౌడ్ నియామక పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా లాలయ గౌడ్ మాట్లాడుతూ బిసిల అభివృద్ధికి సహకరిస్తూ ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని తెలియపరిచారు. తనపై ఉన్న నమ్మకంతో అధ్యక్షునిగా నియమించిన గండిచెరువు వెంకన్న గౌడ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయితరాజు నాగరాజు, ఆంజ నేయులు, పిల్లి వెంకన్న, మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

*ఆలేరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:*



ఆలేరు ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల ఐలయ్యకు నేటి మంత్రి మండలిలో స్తానం కల్పించాలని ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఓ ప్రకటనలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు కృసి చేయనున్నదని, అందులో బాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని కులాలకు ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో బీసీ వర్గానికి చెందిన బీర్ల ఐలయ్యకు మంత్రికు అవకాశం కల్పించాలని అన్నారు. గత పది ఏళ్లుగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని, ఈ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి కావాలంటే బీర్ల ఐలయ్యకు అవకాశం కల్పించాలని, ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పురుగుల మందు తాగి వివాహిత మృతి

*గుర్రంపోడ్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:*



పురుగుల మందు తాగి వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలోని తానేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బి. శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లి మండల కేంద్రానికి చెందిన కొత్తగోర్ల యాదమ్మ (40)కు మండలంలోని తానేపల్లి గ్రామానికి చెందిన బొమ్ము ధనయ్యతో 24 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇటీవల కాలంలో వ్యవసాయానికి అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో బుధవారం సాయంత్రం వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు పడివుంది. వ్యవసాయ భూమి వద్దకు వెళ్లిన భర్త ధనయ్య చూసి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్ళగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. తమ కుమార్తె మరణంపై మాకు ఎలాంటి అనుమానం లేదని మృతురాలి తండ్రి కొత్తగోళ్ళ మీనయ్య ఫిటిషన్‌లో పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: తహశీల్దార్ షేక్ జమీరోద్దిన్

*మాడ్గులపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండలం పాములపాడు, చిరుమర్తి, ఆగామోత్కూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ షేక్ జమీరొద్దిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం, నిల్వ ఉన్న ధాన్యం తదితర వివరాలను ఐకెపి సిబ్బందిని అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే కాంటాలు వేసి ఎప్పటికప్పుడు మిల్లులకు ఎగుమతి చేయాలని కోరారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కాంటాలు వేసి మిల్లులకు తరలించారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం షేక్ నిజామోద్దీన్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అక్తర్‌ఆలీ, సిసి నాగయ్యతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న గాజుల సుకన్య

*నకిరేకల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త*

రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లోని లాల్‌బహుదూర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి, మరియు క్యాబినెట్ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడిగార్ల మంత్రి వర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజల కలలు సాకారం కానున్నాయన్నారు.

# తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

– హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త*



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించి అధికారంలోకి రావడానికి కావలసిన పూర్తి మెజార్టీ సాధించడ ం, అలాగే హుజూర్‌నగర్ నుంచి మాజీ టిపిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి 44,888 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం కాంగ్రెస్‌పార్టీ నాయ కుల్లో, అభిమానుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. 6సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా విజయం సాధించి ఓటమి ఎరుగని నేతగా హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల అభివృద్ధికోసం కృషి చేసిన వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై అభిమానులు, నాయకులలో ఎనలేని ప్రేమ, అభిమానం ఉన్నాయి. అంతేగాకుండా గురువారం హైద్రాబాద్‌లోని ఎల్.బి.స్టేడియంలో రాష్ట్ర గవర్నర్ తమిళసై ముఖ్యమం త్రిగా రేవంత్ రెడ్డితోపాటు 11మంది మం త్రులతో పాటు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హోం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. దీంతో ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, ప్రజల అభిమానాలకు అంతులేకుండా పోయింది. ఉత్తమ్‌కుమార్ రెడ్డిని మంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం నియమించడంతో జిల్లాలోనే హుజూర్ నగర్, కోదాడ ప్రాంతాలుఇంకా అభివృద్ధిలో దూసుకు పోతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోల్పో యిన అభివృద్ధి, పెండింగ్ పనులు పూర్తవుతాయని ఈప్రాంత నాయకులు భావిస్తున్నారు. హర్షం వ్యక్తం చేసిన నాయకుల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్‌ముఖ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు ఎరగాని నాగన్న, అల్లం ప్రభాకర్‌రెడ్డి, సాముల శివారెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఆదెర్లశ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, ఎండి. నిజాముద్దీన్, ఈడ్పుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాసరెడ్డి, రెక్కల ఆదినారాయణ రెడ్డి గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కె. సైదామే స్త్రీ, అజీజ్‌పాషా, కౌన్సిలర్లు కస్తాల శ్రావణ్‌కుమార్, కోతి సంపత్ రెడ్డి, వేముల వరలక్ష్మి నాగరాజు, వెలిదండ సరిత వీరారెడ్డి, కారింగుల విజయ వెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రి భాస్కర్, ఎడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కోలపూడి యోహాన్, సుంకరి శివరాం యాదవ్, కుక్కడపు మహేష్, వెంకటరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీ శిశు సంక్షేమంపై అంగన్‌వాడీలు దృష్టిసారించాలి

–జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ అధికారిణి కృష్ణవేణి

*మిర్యాలగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త*



స్త్రీశిశు సంక్షేమంపై అంగన్‌వాడీలు దృష్టిసారించాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం పట్టణంలోని వాసవీభవన్లో సిడిపిఓ మమత అధ్వర్యంలో మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని నిర్వహించిన టీచర్స్ సమావేశంలో అమె పాల్గొని మాట్లాడుతూ మహిళా సాధికారతలో భాగంగా గర్భిణీలు లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలకు పాల్పడకుండా అవగాహన కల్పించాలన్నారు. బాలికల లింగ నిష్పత్తి పెరుగుదలకు ప్రోత్సాహించాలని కోరారు. బాలికలపై అఘాయిత్యాల నివారణ, తల్లిదండ్రులు లేని పిల్లలను కేజిబిలు లేదా బాలసాధనంలో చేర్పించాలని కోరారు. మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ, హెల్ప్‌లైన్ నెంబర్‌ల గురించి మహిళలకు తెలియపర్చాలన్నారు. కిశోర బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు అందే ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. మహిళ రక్షణ చర్యలపై అవగాహన కల్పించలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ సునిత, పోషణ్ అభియాన్ జిల్లా కో–అర్డినేటర్ సతీష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రేవతి, లీలాకుమారి, మాధవి, రాధిక, నజీమా, పద్మ, సుశీల, జ్యోతి, సైదమ్మ, కవిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

*మోతె, డిసెంబర్ 7, ప్రభాతవార్త:*



అకాల వర్షానికి దెబ్బతిన్న పత్తి, మిరప, పొలాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి మండలంలోని నామవరం, రాఘవపురం స్టేజి, కరక్కాయలగూడెం, అన్నారిగూడెం, రావికుంట తండా, నరసింహాపురం తదితర గ్రామాల్లో వివిధ గ్రామాల్లో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తడిసిన ధాన్యాన్ని రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్య పడవద్దని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య, మామిడి వెంకటేశ్వర్లు, తుమ్మేటి అశోక్‌రెడ్డి, కొండూరు సత్యం, కటికం శ్రీను, నల్లు కరుణాకర్‌రెడ్డి, మెదరమెట్ల వెంకటనారాయణ, సీత శ్రీనివాస్, అంకిరెడ్డి, శ్రీనివాస్, అర్వపల్లి గణేస్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి

*పెన్‌పహాడ్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:*

దైవచింతతోనే మానసిక ప్రశాంతత చేకూరతుందని, సీతా రామ చంద్రస్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాచారం గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ 16 రోజుల పండుగ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించాలి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు ఇబ్బంది కరమైనప్పటికి రాబోయే కాలం అంతా మంచే జరుగుతుందన్న ఆశావాద దృక్పథం అలవడుతుందని దాంతో, చేసే పనిపై శ్రద్ధ మరింత పెరుగుతుందని ఆధ్యాత్మిక చింతనకు వయసుతో మతంతో సంబంధం లేదన్నారు. ఏ వయసువారైనా ఏ మతం వారైనా నిక్షేపంగా వారి ఆచారాలకు అనుగుణంగా దైవ్యధ్యానాన్ని చేసుకోవచ్చని తెలిపారు. అంతేగాని ఆధ్మాత్మిక చింతనని కేవలం వృద్దులకు పరిమితం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, మండలాధ్యక్షులు దొంగరి యుగేందర్, బొబ్బయ్య, బిట్టు నాగేశ్వరరావు, చీదేళ్ల ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం

**శాలిగౌరారం 07 (ప్రభాతవార్త)**

శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇల్లు లేని నిరుపేదలకు ఐదెకరాల భూమి ఇళ్ల స్థలాల కోసం కేటాయించింది. మొన్నటి తెలంగాణ ప్రభుత్వం మాత్రం దళితులకు కేటాయించిన భూమిలో క్రీడా మైదానం మరియు చేపల చెరువు పేరుతో కొంత భూమిని లాక్కుంది. ఈ విషయంలో ప్రభుత్వ కార్యాలయాల ముందు ఎన్నో ధర్నాలు ఎంత మంది కలెక్టర్లకు విన్నవించిన మాకు న్యాయం జరగడం లేదు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసిన అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునిల్ మాదిగ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే దళితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్లాట్లను లే అవుట్ చేశారు. కానీ కెసిఆర్ ప్రభుత్వంలో దళితులకు ఇచ్చిన భూమిని కూడా లాక్కుంది. ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి పేదలకు ఇళ్ల పట్టాలు వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ



కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి దుబ్బ మధు, గ్రామ బాధితులు కారుపాటి అంబేద్కర్, మందుల అజయ్, వరికుప్పల అజయ్, ఉడుగు కిరణ్ కాన్ని, ఓగోటి లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ కాన్పులు నిర్వహించాలి

**తిరుమలగిరి 07 (ప్రభాతవార్త)**



ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ కాన్పులు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భిణీ స్త్రీలకు సలహాలు సూచనలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సహజ కాన్పు ద్వారా జరిగే ప్రయోజనం గురించి అవగాహన కల్పించాలని కోరారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయం పూట మరియు సాయంత్రం వేళ వ్యాయామం చేయడం వల్ల సహన కాన్పు అవుతారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

–మిర్యాలగూడ డిఈ వెంకటేశ్వర్లు

**మాడ్గులపల్లి,డిసెంబర్ 7 (ప్రభాతవార్త)**



వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో విద్యుత్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని మిర్యాలగూడ డిఈ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాడ్గులపల్లి మండల విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన మాడ్గులపల్లి మండలకేంద్రంలో ప్రత్యేక ఎఈ లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మండలానికి ప్రత్యేక ఎఈని నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్, పట్టణ ఎడిఈలు కున్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, కోడిరెక్క రవికుమార్, మాడ్గులపల్లి, వేములపల్లి, త్రిపురారం, అడవిదేవులపల్లి ఎఇలు మణిదీప్, నాగరాజు, రవీందర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, శ్రీనివాస్, సబ్ ఇంజనీరింగ్ ఉదయచారి, కమర్షియల్ సబ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఎస్ఎస్ ఆపరేటర్ పేరపాక కృష్ణ, తండు నర్సింహ్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హోం మినిస్టర్‌గా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

– మేళ్లచెరువు మండలంలో కాంగ్రెస్ సంబరాలు

**మేళ్లచెరువు డిసెంబర్ 7 (ప్రభాతవార్త)**

రాష్ట్ర హోం శాఖ మంత్రిగా హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మేళ్లచెరువు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం పెద్ద ఎత్తున కాం గ్రెస్ నాయకులు,అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.ఉత్ మ్‌కు హోం శాఖ బాధ్యతలు దక్కిన సందర్భంగా ప్రతి ఒక రు హర్షం వ్ క్తం చేస్తూ ఉత్తమ్‌కు అభినందనలు తెలిపారు.గ్రామ గ్రామాన,వాడవాడలా కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి పద గోవిందరెడ్డి,వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, శెట్టి రామచంద్రరావు, కాకునూరు భాస్కరరెడ్డి,వె ంకటరెడ్డి,ఐరెగెల రామకృష్ణారెడ్డి, జల్లేపల్లి వెంకటేశ్వర్లు,పెండ్లి లచ్చయ్య,బండ్ల భిక్షమయ్య,ముడెం శ్రీనివాసరెడ్డి,వెంకటరెడ్డి, గజ్జల శంకరరెడ్డి,బోగాల కొం డారెడ్డి ,త్రిపురం నర్సింహారెడ్డి, కందుల సురేష్‌చౌదరి,బండారుపల్లి రామకృష్ణ,మారిశెట్టి శివరాణి, అన్నెపంగు పెదశంభయ్య, చినపంగు బుచ్చయ్య,కరా ్నటి లక్ష్మి నర్సింహారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

# హిందీ భాష కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం



**తిరుమలగిరి 07 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలోని ఎంఆర్‌సిలో హిందీ భాష కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నత లక్ష్య కార్యక్రమాలను విజయవంతంగా పాఠశాలలో నిర్వహించాలని అభ్యాసన లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హింది రిసోర్స్ పర్సన్ ఆనందభాస్కర్, నాగారం, తుంగతుర్తి, తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అర్హత సాధించిన దేవరకొండవాసి

**దేవరకొండ,7డిసెంబర్,(ప్రభాతవార్త):**



ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన తెలంగాణ సెట్ అర్హత పరీక్షల్లో మండలంలోని పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్లె నాగార్జున అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అర్హత సాధించారు. 2016-18 సంవత్సరంలో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆంగ్ల విభాగంలో పిజి పూర్తిచేసిన నాగార్జున ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరీక్షల్లో పేపర్ 1లో68, 2లో 88 మార్కులు సాధించినట్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జునకు పలువురు స్నేహితులు అభినందనలు తెలిపారు.

# మున్సిపల్ శాఖ మంత్రిగా నియమితులైన కోమటిరెడ్డి శుభాకాంక్షలు: సర్పంచ్

**నూతనకల్, డిసెంబర్ 7, (ప్రభాతవార్త):**



రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రిగా నియమితులైన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియ జేశారు. గురువారం ముఖ్యమంత్రిగా ఎనుముల రేంత్‌రెడ్డి, మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు వివిధ శాఖల మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రం లో బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, నాయకులు కట్ట మల్లారెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, జటంగి గణేష్, దరిపెల్లి వీరన్న, లింగాల రామచంద్రన్న, సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, బొడ్డుపల్లి అంజయ్య, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, రాజ బహదూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జెఏసి పట్టణ అధ్యక్షులుగా జీడిమడ్ల రమేష్

**మునుగోడు డిసెంబర్ 7 (ప్రభాతవార్త)**



మాదిగ జెఏసి పట్టణ అధ్యక్షుడుగా మండలకేంద్రంలోని లక్ష్మీదేవిగూడెంకు చెందిన జీడిమడ్ల రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు గురువారం అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ జెఏసి జిల్లా ఇంచార్జ్ మేడి చంద్రస్వామి నియామకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సంఘంబలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.తన నియామకానికి కృషి చేసిన జెఏసి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు దండు పరుశరాం,పందుల రమేష్,మేకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఐటీటిలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

**భువనగిరి (ప్రభాతవార్త):**



కృషి ఐటిఐ కళాశాల, టెక్స్ అకాడమీ సహకారంతో కృషి ఐటిఐ క్యాంపస్ లో ఒక రోజు ప్లేస్ మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. దాదాపు 90 మంది విద్యార్థులు ప్లేస్ మెంట్ డ్రైవ్‌కు హాజరయ్యారు. విద్యార్థులు నియామకాల కోసం తమ పేరును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ విద్యార్థులందరికీ అభినందనలు తెలుపుతూ విద్యార్థులను మంచి విద్యతో పాటు ఉపాధితో అనుసంధానం చేయడమే ఈ తరహా పేస్‌మెంట్ డ్రైవ్‌ల ముఖ్య ఉద్దేశమని, తద్వారా వారు స్వయం ప్రతిపత్తితో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. టెక్స్ అకాడమీ నిర్వహిస్తున్న క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నందు ఉద్యోగ రంగంలో ఒక అద్భుతమైన ముందడుగు అని టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ అన్నారు. ప్లేస్‌మెంట్ ప్రక్రియ ఎంపిక ప్రమాణాలు విద్యార్థులు జ్ఞానం, సాంకేతిక సామర్థ్యాలు, పని చేయాలనే ఉత్సాహంపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్లేస్ మెంట్ డ్రైవ్‌లో విద్యార్థుల ఎంపిక కోసం టెక్స్ అకాడమీ నిర్వాహకులు నరేంద్ర తదితరులు విద్యార్థులను ఇంటర్వ్యూ చేశారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు పూర్తి ఉత్సాహంతో, ఆత్మవిశ్వాసంతో సమాధానాలు చెప్పారు. క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన తోకల నరసయ్య అనారోగ్య కారణాలతో గురువారం ఉదయం మరణించడంతో అతని కుటుంబానికి తిరుమలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహన సంస్కారాల కొరకు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, వంగ దయాకర్ రెడ్డి, చాడ కరుణాకర్ రెడ్డి, వార్డు మెంబర్ మాదాపురం శంకరయ్య, పురుమానీ మల్లేష్, ఈద రమేష్, ఈద మమేష్, బూసి మల్లయ్య, నాగపురి నాగరాజు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం

### -తల్లి, బిడ్డ క్షేమం

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన పి.విజయలక్ష్మి అనే మహిళ రెండో కాన్పు కొరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా పురిటి నొప్పులు మొదలు కావడంతో 108 అంబులెన్స్‌లో నల్లగొండ కేంద్రానికి వెళ్తుండగా మార్గం మధ్యలో నార్కట్‌పల్లి చేరుకోగానే పురిటి నొప్పులు ఎక్కువగా కావడంతో స్థానిక ఆశ వర్కర్ బైరు అనిత సహకారంతో అంబులెన్స్‌లో పండంటి మగ శివువుకి జన్మనిచ్చింది. మెరుగైన వైద్య చికిత్స కొరకై నల్లగొండలోని మాతా శిశు కేంద్రానికి తరలించారు. ఆశా వర్కర్ సహకారంతో ఈఎంటి శశికిరణ్, పైలెట్ లాధినేని సోమేశ్వర్ సేవలందించారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. సురక్షితంగా చికిత్స అందించిన 108 సిబ్బందిని, ఆశా వర్కర్‌లను విజయలక్ష్మి పేరెంట్స్ అభినందించారు.

## ప్రజా ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి వెళ్లిన రాజాపేట నాయకులు

రాజాపేట ప్రభాతవార్త:



హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యల ప్రమాణ స్వీకారోత్సవానికి గురువారం బయలుదేరారు. రాజాపేట మండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలపైన తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ప్రాంత ప్రజల కొరకు నిరంతరం పనిచేసే జననేత బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. మండల నాయకులు మన మండలంలో ప్రతి గ్రామానికి ప్రతి పేద వర్గాలకు ఈ పథకాలను అందించే విధంగా ముందుంటామని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవం, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్, ఉపాధి కూలీ డబ్బులు కాజేసిన బీపీఎం నిర్భంధం

### -చర్యలు తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్న బాధితులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం నమిల గ్రామపంచాయతీ బిపిఎం తరుణ్ పంచాయతీ కార్యదర్శి సంపత్ సహకారంతో 30 మందికిపైగా పెన్షన్ దారుల ఉపాధి కూలీల డబ్బులు కాజేయడంతో ఆగ్రహించిన బాధితులు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్భంధించారు. ఈ విషయాన్ని సంబంధిత ఎంపీడీఓ, ఉపాధి హామీ ఓపీఓ, తపాలా శాఖ ఏఎస్‌పిలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గంటకుపైగా బిపిఎంను గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్భంధించిన అనంతరం ఎంపీఓ దినకర్ వచ్చి వివరాలు బాధితుల ద్వారా అడిగి తెలుసుకుని వారు ఇచ్చిన ఫిర్యాదును తీసుకున్నారు. పెన్షన్ దారులకు చిల్లర సాకుతో పూర్తిగా డబ్బులు ఇవ్వకపోవడం ప్రతినెల లబ్ధిదారులను సతాయించడం విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం గతంలో మూడుమార్లు డబ్బులు వాడుకోగా గ్రామ పెద్దల ప్రమేయంతో బిపిఎం డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. బసంతాపురం గ్రామంలో కూడా బీపీఎం ఉపాధి కూలీల డబ్బులు వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి, బిపిఎంలను సస్పెండ్ చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.



## గురుకుల రాష్ట్రస్థాయి క్రీడలకు సర్వం సిద్ధం

రాజాపేట ప్రభాతవార్త:


తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 9వ రాష్ట్రస్థాయి క్రీడలు(బాలురు) రేపటి నుండి 12వ తేదీ వరకు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల రాజాపేట నందు నిర్వహిస్తుండగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ చార్యులు తెలిపారు. గురువారం మీడియాకు వివరాలు చెప్పారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జోన్లకు సంబంధించిన 1171 మంది విద్యార్థులు ఏడు విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికైట్, క్యారమ్స్, చెస్ క్రీడలలో నిర్వమింపబడుతయాన్నారు. ఈ



క్రీడలకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి, ఆ కమిటీ సభ్యులకు బాధ్యతలను అప్పగించడం జరిగిందని, ఈ క్రీడల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిగా చేయబడినవని యాదాద్రి రీజన్ ఆర్‌సిఓ, క్రీడల ఓవరల్ ఇంచార్జ్ ఎన్.రజిని ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుపేద కుటుంబంలో వివాహానికి పుస్తె,మెట్టెలు అందజేత

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ(8వ వార్డు)లో నిరుపేద కుటుంబానికి చెందిన సంగిశెట్టి లలిత నర్సింహులుల కుమార్తె వివాహానికి పల్లె శ్రీనివాస్ గౌడ్ పుస్తె,మెట్టెలు(సుమారు రూ.20వేలు) బహుకరించారు. పల్లె శ్రీనివాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగి బాలరాజ్, వెంగల్ దాస్ యాదగిరి, వెంకటేశం, బల్ల రాజు, చెడిదీపు లక్ష్మణ్, మంగళిపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే ప్రజాభవన్‌గా మార్చడం శుభపరిణామం: లింగంగౌడ్

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ప్రగతి భవన్‌ను మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌గా మార్చడం శుభపరిణామమని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల యావత్ బిసిల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిణామం బిసిలందరూ హర్షించదగ్గ విషయమన్నారు. రాష్టంలో ఉన్న యావత్ బిసిల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి మహాత్మాజ్యోతిబాపూలే ప్రజాభవన్ వేదిక కావాలని లింగంగౌడ్ అశాభావం వ్యక్తం చేశారు.



## 45 రోజులు కావస్తున్న చెల్లించని మదర్ డైరీ రైతుల పాల బిల్లు

### -పాల సేకరణ రేటు తగ్గించి రైతులకు నష్టాలు

రాజాపేట ప్రభాతవార్త:

మదర్ డైరీ పరిధిలోని పాల సేకరణ రైతులకు చెల్లింపు ధర తగ్గించడంతో పాటు 15 రోజులకోసారి ఇవ్వాల్సిన పాడి రైతుల బిల్లులు 45 రోజులు కావస్తున్న ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. గురువారం పాడి రైతులు తమ బాధని వ్యక్తం చేశారు.

## ప్రియతమ నాయకునికి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



నేడు హైద్రాబాదులో కొలువుతీరిన నూతన తెలంగాణ ప్రభుత్వంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రియతమ నాయకులు, సీఎల్పీ నేత ,స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట రెడ్డిని హైద్రాబదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మరియు పార్టీ నాయకులు.కోమటిరెడ్డి నాయకత ్వంలో రాష్ట్ర అభివృద్ధితోపాటు జిల్లా అభివృద్ధి కూడా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కోమటిరెడ్డిని అభినందించిన వారిలో పెద్ద అంబర్‌పేట 1వ వార్డు కౌని ్సలర్ గ్యారాల శ్రీనివాస్, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, పార్టీ నాయకులు ఎల్లందుల లింగస్వామి, పల్లె నరేందర్ రెడ్డి, మేడి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడిగె స్వామి, మేడి నవీన్, అంతటి స్వామి, చాడ రాజు రెడ్డి, బొప్పని జానీ తదితరులు ఉన్నారు.

## ప్రమాణ స్వీకారానికి హాజరైన బచ్చుపల్లి

**నకిరేకల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త** తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్స వానికి నకిరేకల్ శాసన సభ సభ్యులు వేముల వీరేశంతో కలిసి బయలుదేరిన చామల శ్రీనివాస్, బచ్చుపల్లి గంగాధర్ రావు, గాధగోని కొండయ్య తదితరులు.



# మెరుగైన పాలన అందిస్తాం

మొదటి పేజీ తరువాయి

నల్లగొండ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ బలమైన నాయకత్వంలో అనునిత్యం ప్రజలకు తోడుగా ఉంటూ అనునిత్యం పేద ప్రజల కోసం పరితపించే నాయకుడు. నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి కాంగ్రెస్ కంచుకోటగా నిలపారు. గతంలో కమ్యూనిస్టుల కంచుకోటను కాంగ్రెస్ కంచుకోటగా రూపుదిద్దారు.

**కుటుంబ నేపథ్యం ..**

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 1963, మే 23న జన్మించాడు బ్రాహ్మణవెల్లంల గ్రామం, నార్కట్‌పల్లి మండలం నల్లగొండ జిల్లా. తల్లిదండ్రులు కోమటిరెడ్డి పాపిరెడ్డి, సుశీలమ్మ, ఐదుగురు సోదరులు, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. సతీమణి సబితరెడ్డి, కూతురు శ్రీనిధిరెడ్డి, అల్లుడు ప్రవీణ్‌రెడ్డిలు. ఈయన విద్యాభ్యాసం బీ.టెక్(బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్).

**రాజకీయ రంగ ప్రవేశం**

విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా, యువజన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి కీలకంగా పనిచేశారు. 1991 నుండి చురుకైన పాత్ర పోషించారు. 1999లో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్ సాధించి శాసనసభకు ఎన్నికయ్యారు. వరుసగా 1999,2004,2009,2014,2023 ఎన్నికల్లో విజయం సాదించారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్యల మంత్రివర్గంలో ఐటీ, యువజన సర్వీసుల శాఖ, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో మౌళిక వసతులు, పెట్టుబడులు, రేవుల శాఖ మంత్రిగా కొనసాగారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో 2011 అక్టోబర్ నెలలో తన మంత్రి పదవిని త్యాగం చేశారు. 2018లో కంచర్ల భూపాల్‌రెడ్డిపై అతి తక్కువ మెజార్టీతో ఓటమి చెందారు. 2019లో



జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసి బూర నర్సయ్యగౌడ్‌పై విజయం సాధించారు. 2022, ఏప్రిల్ 10న కాంగ్రెస్ అధిష్టానం 2023లో జరిగే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్‌గా నియమించింది. 2023 నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిపై 54,342 ఓట్ల మెజార్టీతో ఐదవ సారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ విముక్తి కోసం 2003లో జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో 11 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు.

## సూర్యాపేట జిల్లాకు కీలక మంత్రి పదవి

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి త ల్లిదండ్రులు నలమాద పురుషోత్తంరెడ్డి, ఉషాదేవి. భార్య పద్మావతిరెడ్డి. ఆమె కోదాడ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 1962, జూన్ 20న తాటిపాముల గ్రామం, తొండ తిరుమలగిరి మండలం, సూర్యాపేట జిల్లాలో జన్మించారు. నేషనల్ డిఫెన్స్ నుండి గ్రాడ్యుయేట్ అకాడమీ పొందారు. సీనియర్ కమర్షియల్ పైలెట్ హోల్డ ర్ లైసెన్స్, ఐఎఫ్‌లో ఫైటర్ పైలెట్‌గా పనిచేశారు. ఫ్రంట్ లైన్ ఫైటర్ స్క్వాడ్రన్‌లలో ఎంఐజి-21, ఎంఐజి - 23, విమానాలను నడిపారు. పాకిస్తాన్‌లో భారత వైమానిక దళంలో పనిచేశారు. భారత రాష్ట్రపతి భవన్‌లో కంట్రోలర్‌గా పనిచేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఉన్నతమైన పదవిని నిర్వహిస్తూ రాజీనామా చేసి 1994లో కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1994లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో కోదాడ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009, 2014, 2018, 2023లలో హుజూర్‌నగర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018లో హుజూర్‌నగర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది ఆ తరువాత రాజీనామా చేసి నల్లగొండ ఎంపిగా గెలుపొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో నల్లగొండ నుండి ఎంపిగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 610 జీవో ఛైర్మన్‌గా, కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం టిపిసిసి అధ్యక్షుడిగా నియామకమై ఏడు




సంవత్సరాల పాటు పనిచేశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. ప్రస్తుతం ఎఐసిసి స్క్రీనింగ్ కమిటీ సభ్యుడిగా, అదే విధంగా పిసిసి స్క్రీనింగ్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. పార్టీ అధిష్టానం పట్ల ఆయనకున్న విధేయతను, మొదటి నుండి పార్టీలో క్రియాశీలకంగా పనిచేసు ్తన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సేవలను గుర్తించి రాష్ట్ర హోంశాఖ మంత్రిగా కీలక పదవిని అప్పగించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు హర్షం ప్రకటిస్తూ సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజకీయంగా మరిన్ని పదవులు అధిరోహించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నారు.

## ఆర్ -3 కాలువపై అక్రమ కట్టడాలు తొలగించాలని నోటీస్‌లు జారీ



**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పట్టణం నడిబొడ్డున ప్రవహిస్తున్న ఆర్ -3 కాలువపై అ క్రమణలు తొలగించాలని గురువారం ఎన్ఎస్‌పి సిబ్బంది పలువురికి నోటీసులు అందజేశారు. జాన్‌పహాడ్ మేజర్ కాలువకు అనుబంధంగా ఉన్న ఆర్ -3 కాలువ నేరేడుచర్ల నడిబొడ్డు నుండి ముత్యాలమ్మకుంట, వులగుంబండతండా, మూసిఒడ్డుతండా వరకు ప్రవహిస్తూ సుమారు 3,800 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ఈ కాలువ ఆధునీకరణ కోసం నిధులు మంజూరు కావడంతో అ క్రమ నిర్మాణాల తొలగింపుకు అధికారులు మార్కింగ్ వేశారు. న్యూ అరవింద డిగ్రీ కళాశాలవరకు కాలువ మధ్యనుండి ఇరువైపులా 44అడుగుల మేర విస్తరణ చే పట్టడానికి అధికారులు మార్కింగ్ వేశారు. అక్కడ నుండి బోడయ్యగూడ వరకు కాలువ మద్యనుండి 38



అడుగుల మేరకు అక్కడ నుంచి కాలువ చివరి వరకు కాలువ మద్యనుండి 33 అడుగుల మేరకు ఆక్రమణలు తొలగించి విస్తరణ పనులు చేపట్టాలని నోటీసులు జారీ చేశారు. నేరేడుచర్లలో ఆర్-3 కాలువపై చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుకుంటున్నారు. ఈ ఆక్రమణలు తొలగిస్తే తాము జీవనోపాధి కోల్పోతామని తమకు వా ్యపారాలకు అనువైనస్థలాన్ని చూపించాలని పలువురు కోరుతున్నారు. ఎన్ఎస్‌పి డిఇ అమరేందర్‌రెడ్డి ఈ విషయమై మాటా ్లడుతూ ఈ కాలువఆధునీకరణకు ప్రభుత్వం నిధులుమంజూరు చేసిందని ఆక్రమణల తొలగింపుకు గతంలోనే మార్కింగ్ వేశామని నేడు నోటీస్‌లు జారీ చేసినందున గడువు తేదీలోపు స్వచ్ఛందంగా తొలగించి సహకరించాలని కోరుతున్నారు.

## స్వామివారి హుండీ ఆదాయం రూ.2,38,46,282





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ పరిధిలోని కొండ క్రింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆలయ అధికారులు స్వామివారి 28 రోజుల హుండి ఆదాయాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ .. యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి 28 రోజుల ఆదాయం రూ.2,38,46,282(రెండు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల నలబై ఆరు వేల రెండు వందల ఎనబై రెండు రూపాయలు) సమకూరిందని వెల్లడించారు. వీటిలో 90 గ్రాముల మిశ్రమ బంగారం, 3.740 కిలోగ్రాముల మిశ్రమ వెండి, 748 అమెరికా డాలర్లు, 670 యూఏఈ దిరామ్స్, 40 ఆస్ట్రేలియా డాలర్స్, 150 కెనడా, 80 సింగపూర్, 100 ఇంగ్లాండ్, 21 సౌదీ అరేబియా, 200 శ్రీలక, 25 యూరోప్, కెన్యా 50, ఒమన్ 200, మలేసియా 1012, నేపాల్ 10, 1 కత్తర్, 2 ఉక్రెయిన్, 240 థాయిలాండ్ విదేశీ రూపాయలు ఆదాయం వచ్చినట్లుగా వివరించారు.

## ఈ నెల చివరిలోగా ఖరీఫ్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి




### రైస్ మిల్లర్లకు కలెక్టర్ ఆదేశాలు

**భువనగిరి ప్రభాతవార్త:** ఈనెల చివరిలోగా ఖరీఫ్ 2022-23 సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం ఆయన కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లుల యజమానులతో సమావేశమై గత ఖరీఫ్ 2022-23 కష్టమ్ మిల్లింగ్ రైస్ పనులకు సంబంధించి లక్ష్యాలు పూర్తి కాని మిల్లర్లను సమీక్షిస్తూ, జిల్లాలో 44 మిల్లుల ద్వారా ఒక లక్ష 91వేల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి 1 లక్ష 65వేల మెట్రిక్ టన్నులు సిఎంఆర్ పూర్తి కావడం జరిగిందని, 84 శాతం లక్ష్యం సాధించడం జరిగిందని, ఈనెల చివరిలోగా వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల గురించి మాట్లాడుతూ.. ఒక వారంలోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు. ఇప్పటివరకు 2 లక్షల 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, 20వేల 800 మంది రైతుల ఖాతాలలో 430 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ కోశాధికారి వెంకటేష్, మిల్లుల యజమానులు పాల్గొన్నారు.